నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES




నకిరేకల్‌లో సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## నేడు మిర్యాలగూడలో
# కేటీఆర్ రోడ్ షో



భారీ ర్యాలీతో ఘన స్వాగతానికి ఏర్పాట్లు

పెద్దఎత్తున తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణులు

యాదగిరి గుట్ట, వలిగొండ రోడ్ షోలో పాల్గొననున్న మంత్రి కేటీఆర్

12లో..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలో చేపట్టనున్న రోడ్ షోలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. కేటీఆర్‌కు బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలుకనున్నాయి. ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట, భువనగిరి నియోజకవర్గం వలిగొండలోనూ మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొననున్నారు.

*– మిర్యాలగూడ, నవంబర్ 19*

## నేడు జిల్లాకు
# గులాబీ దళపతి





నల్లగొండలో సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

- నకిరేకల్, నల్లగొండలో ప్రజా ఆశీర్వాద సభలు
- సీఎం కేసీఆర్ రాకకు సర్వం సిద్ధం.. భారీగా తరలి వచ్చేందుకు జనం సన్నద్ధం
- రేపు సూర్యాపేటకు సీఎం కేసీఆర్

3లో..

నల్లగొండ జిల్లాలో మరోసారి బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నకిరేకల్‌లో, సాయంత్రం 4 గంటలకు నల్లగొండలో జరిగే బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించనున్నారు. సభలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు సిద్ధమవుతున్నారు. నేడు జరుగనున్న సభలతో ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం పూర్తి కానున్నది. మంగళవారం సూర్యాపేటలో జరిగే చివరి సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. ఇప్పటివరకు జరిగిన అన్ని చోట్లా ఉద్యమ నేత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)*

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి



శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ నేత చాడ కిషన్‌రెడ్డి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు
- మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ కావాలా.. 24గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా?
- శాలిగౌరారం మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ ప్రచారం

9లో..

## నకిరేకల్‌లో
# ప్రగతి వెలుగులు

- నియోజకవర్గంలో రూ.1500కోట్లకు పైగా అభివృద్ధి పనులు
- చిరుమర్తి లింగయ్య కృషితో మారుతున్న రూపురేఖలు
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు రూ.150 కోట్లు.. ట్రయల్ రన్ పూర్తి
- రూ.32 కోట్లతో నకిరేకల్ ప్రభుత్వ దవాఖాన 100 పడకలకు అప్‌గ్రేడ్
- రూ.100 కోట్లతో అయిటిపాముల లిఫ్ట్ నిర్మాణం
- మన ఊరు-మన బడిలో 87 పాఠశాలల పునరుద్ధరణ
- సుందరంగా నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీలు
- పల్లెపల్లెనా ప్రగతి శోభ.. అన్ని గ్రామాలకు రహదారులు

5లో..

## అభివృద్ధి అడ్డ..
# నల్లగొండ గడ్డ

- నియోజకవర్గంలో రూ.1500 కోట్ల ప్రగతి పనులు
- జిల్లా కేంద్ర అభివృద్ధికే రూ.1400 కోట్లు కేటాయింపు
- ఎన్జీ కళాశాల ఆధునీకరణకు రూ.36 కోట్లు
- ప్రభుత్వ దవాఖాన ఆధునీకరణ, మెడికల్ కళాశాల, ఐటీ హబ్‌తో కొత్త హంగులు
- సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్న నీలగిరి
- సరికొత్త మారిన పల్లెలు
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మారిన రూపురేఖలు

10లో..

## కాంగ్రెస్, బీజేపీని
# నమ్మితే ఆగమే

మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డి

చండూరు మండలంలో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రచారం



చండూరు : తాస్కానిగూడెంలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల, బీఆర్ఎస్ నేత పాల్వాయి స్రవంతి

8లో..